ప్రజాశక్తి

సోమవారం 29 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

చంద్రబాబు మోసపు మాటలు నమ్మొద్దు..

కందుకూరు సభలో సిఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు

చంద్రబాబు మోసకారి మాటలను ప్రజలు నమ్మొద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నెల్లూరు జిల్లా కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద సభ జరిగింది. సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయలేని మేలు ప్రజలకు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని చెప్పారు. అమ్మఒడి ,కాపు నేస్తం వంటి అనేక సంక్షేమ పథకాలు పేరుతో అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి గడిచిన 59 నెలల కాలంలో రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు బటన్ నొక్కి నేరుగా పంపడం జరిగిందని తెలిపారు. ఈ బటన్ నొక్కుడు కార్యక్రమం ఇలాగే కొనసాగాలంటే జగన్ అనే నేను ముఖ్యమంత్రిని తిరిగి కావాలన్నారు. రాష్ట్ర రూపురేఖలు మార్చిన అభివృద్ధి కార్యక్రమాలు తన హయాంలోనే జరిగాయన్నారు. పరిపాలన ప్రజల ఇంటి వద్దకే తీసుకొచ్చిన ఘనత మీ బిడ్డ జగన్‌దిఅన్నారు.50 ఇళ్లకు ఒక వలంటీర్ వ్యవస్థ కొనసాగించాలన్నారు. అవినీతి అనేది లేకుండా పరిపాలన తన హయాంలో సాగిందన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పరిపాలన లో చెప్పుకోదగ్గ పథకం ఏదైనా ఒక్కటి ఉందా అన్నారు. దోచుకొని జేబులు నింపుకున్నారన్నారు. అమలకు వీలుకాని హామీలతో చంద్రబాబు ఓట్లు అడుగుతున్నారు. ప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్ర బాబు సిద్ధమయ్యాడున్నారు. చంద్రబాబు మోసపు మాటలకు ఎవరు లొంగొద్దన్నారు. తాను రెండు లక్షల 70 వేల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో డబ్బులు వేస్తే చంద్రబాబు అలా కాకుండా వచ్చిన డబ్బులు దత్తపుత్రుడికి కొంత వదినకి కొంత పత్రికాధిపతులకు ఇచ్చేందుకు తిప్పలు పడుతున్నారన్నారు. చంద్రబాబుని అధికారంలోకి తీసుకురావడానికి కొన్ని శక్తులు పనిచేస్తున్నాయన్నారు. ప్రజలకు మేలు చేసేందుకే తాను చేస్తున్న ప్రయత్నాలు వారికి నచ్చడం లేదన్నారు. ఇంగ్లీష్ మీడియం స్కూల్, పేదవాడికి వైద్యం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ వ్యవస్థలను పని చేపిస్తు న్నామని చెప్పారు. రానున్న ఐదేళ్లఈ మంచి ప్రజలకు కొనసాగాలంటే తిరిగి తాను అధికారంలోకి రావాలన్నారు. మీ బిడ్డకు అండగా నిలబడాలని కోరారు. కందుకూరు నియోజకవర్గ ▶ 2లో

మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

జగన్ మేనిఫెస్టో ఫ్లాప్ అయింది..

ముస్లిములకు టిడిపి ప్రభుత్వంలోనే మేలు జరిగింది.. - ఆత్మీయ సమావేశంలో చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :టిడిపి ప్రభుత్వం హయాం లోనే ముస్లిములకు మేలు జరిగిందని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని షాదీ మంజిల్‌లో జరిగిన ముస్లిం ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఏఏ , ఎన్‌ఆర్‌సి బిల్లులకు పార్లమెంట్‌లో వైసిపి మద్దతు తెలిపిందన్నారు. హజ్‌యాత్రికుల కోసం ఒక్కో ముస్లిం సోదరికి లక్ష రూపాయలు సాయం చేశామని చెప్పారు. నెల్లూరులో జరిగే రొట్టెల పండుగను రాష్ట్ర పండుగా మార్చింది తమ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ముస్లిములంటే గుర్తుకు వచ్చేది నమ్మకం, ధైర్యం. కష్టాన్ని నమ్ముకొని జీవించే మనస్థత్వం కలవారన్నారు. అన్ని రంగాల్లో ముస్లిముల ప్రాధాన్యత ఉందని, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించాలని ముస్లిములు కోరుకుంటారన్నారు. ముస్లిములు లేకపోతే అభివృద్ధి లేదని ప్రతి పట్టణంలో ఆటోనగర్ లో ముస్లిములే ఎక్కువ పనిచేస్తున్నారన్నారు. భవన నిర్మాణం రంగంలోను ముస్లిములు ఎక్కువగా ఉన్నారని, నా 14 ఏళ్ల పాలన, జగన్ ఐదేళ్ల పాలన ప్రజలందరూ చూశారని ఎవరి పాలనలో ముస్లిములకు ఎక్కువ న్యాయం జరిగిందో, పరిపాలన ప్రజారంజకంగా పాలించారో గుర్తించాలన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిందని, ఆదాయం లేదని, 16వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా రా ష్ట్రాన్ని సంక్షేమం, అబి . వృద్ధితో ము ందుకు నడిపించానన్నారు. . హైదరాబాద్ నగరం ప్రపంచ పటంలో ఉందంటే అందకు కారణం టిడిపినే అన్నారు. హైదరాబాద్‌లో ముస్లిం సోదరులు నేడు దేశంలోనే అందరి కంటే బాగున్నారంటే అందుకు కారణం టిడిపినే అన్నారు. ఎప్పుడు ఎన్డీఏ లో ఉన్నా ఏ ఒక్క ముస్లింకి అన్యాయం చేయలేదన్నారు. ఎన్టీఆర్ వచ్చాకే ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ తెచ్చారని, పిఎం వాజ్ పాయ్ సహకారంతో హైదరాబాద్ లో ఉర్దూ యూని వర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. విభజన తర్వాత కడప, విజయవాడలోను హజ్ హౌస్‌లు కట్టించామని, ప్రస్తుతం నెల్లూరు షాదీ మంజిల్‌ను రూ.8 కోట్లతో మూడం తస్తుల్లో భవనం కట్టించింది టిడిపినే అన్నారు. ఈ ప్రాంతంలో ▶ 2లో

మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

రెండో విడత ర్యాండమైజేషన్

ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో పోలింగ్ విధుల కు పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఆదివారం కలెక్టరే ట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాల్లో రెండో విడత మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ ర్యాండమైజేషన్ ను జనరల్ అబ్జర్వర్స్ నితిన్ సింగ్ బదారియ, రామ్ కుమార్ గౌతమ్ సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధి కారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ ▶ 2లో

ర్యాండమేజేషన్ ను పరిశీలిస్తున్న అధికారులు

ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.. ▶ 8లో

నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి ▶ 3లో

గ్రామీణాభివృద్ధికి సహకరించండి.. ▶ 8లో

రాజ్యాంగానికి బిజెపి తూట్లు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు :కులం,మతం, జాతి ,ప్రాంతం,బాషలతో ఎటువంటి నిమిత్తం లేకుండా ప్రజలందరూ సమానమే అని, అందరికీ సమాన అవకాశాలు దక్కాలని మేధావులు రాజ్యాంగాన్ని రూపొందిస్తే పది సంవత్సరాల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి అన్నారు. ఆదివారం ఇండియా బ్లాక్ బలపరిచిన నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ గెలుపును ఆకాంక్షిస్తూ 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి మాట్లాడుతూ మే 13వ తేదీన రాష్ట్ర శాసనసభ, పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగబోతున్న విషయం అందరికి తెలిందే అన్నారు. ఇవి ఒక నిర్ణయాత్మక ఎన్నికలన్నారు. దేశంలో పుట్టి ప్రతి మనిషి కులంతో, మతంతో, జాతితో, ప్రాంతంతో, భాషతో నిమిత్తం లేకుండా ప్రజలంతా సమానమే అని, సోదరులని, అందరికీ సమాన అవకాశాలు దక్కాలని, ఆ రకంగా ప్రభుత్వం కొద్ది మంది మాత్రమే సంపన్నుపరులు కావడాన్ని నిరోధిస్తామంటూ భారత రాజ్యాంగాన్ని రాసుకోవడం కోవడం జరిగిందన్నారు. పదేళ కిందట కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈ రాజ్యాంగ స్థానంలో ఈ కేంద్ర ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ▶ 2లో

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

దేశాన్ని విధ్వంసం వైపు తీసుకెళ్తున్న ప్రభుత్వం -ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్

ప్రజాశక్తి-నెల్లూరు

భారతదేశం శతాబ్ధం కాలం పాటు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్యం ప్రస్తుతం ప్రమాదంలో పడిందని ప్రముఖ రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో 'నేటి భారతం- సవాళ్లు ' అన్న అంశంపై నిర్వహించిన సదస్సు కార్యక్రమానికి ఆయన ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సదస్సుకు డాక్టరు రామ చంద్రారెడ్డి ప్రజావైద్యశాల సూపరింటెండెంట్ డాక్టరు బి.రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం, డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ చంద్ర రాజగోపాల్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్.అంకయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలుగా దేశ ఆర్థిక వ్యవస్థ, మన రాజ్యాంగ విలువలు, సమాజంలో నెలకొని ఉన్న సమస్యలు మూడూ విధ్వంసానికి గురయ్యాయని, ప్రభుత్వం, అధికార పక్షం దేశాన్ని విధ్వంసం దారివైపు తీసుకెళ్తున్నాయని పేర్కొన్నారు. విధ్వంసాలకు గురవుతున్న వ్యవస్థలన్నింటిని కాపాడుకోవాలంటే ఈ ప్రభుత్వాన్ని, అధికార పక్షాన్ని ఓడించి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోకపోతే మన దేశం చాలా ఇబ్బందుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆర్థికంగాను, రాజ్యాంగాను అదే విధంగా సామాజంలో ఉన్నటువంటి చాలా సమస్యలు మూడూ చాలా పెద్దఎత్తున దెబ్బతింటాయని అభిప్రయ పడ్డారు. దేశంలో ఎక్కడో మణిపూర్ ప్రాంతంలో కదా విధ్వంసం జరుగుతుండేది, మన ప్రాంతంలో జరగటం లేదు కదా అని భావిస్తే సరిపోదన్నారు. అటువంటి పరిస్థితి దేశంలోని ప్రతి రాష్ట్రంలో తలెత్తేటటువంటి ప్రమాదం ఉందన్నారు. నిరుద్యోగం ప్రభలిపోయిందని,ధరలు ఎంతమాత్రమూ అదుపులో లేవన్నారు. ఈవాళ అక్కడక్కడా ▶ 2లో

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

చంద్రబాబు మోసపు మాటలు నమ్మొద్దు..

మొదటి పేజీ తరువాయి

వైసిపి అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయ సాయిరెడ్డి ని గెలిపించాలని కోరారు. కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, మాజీ ఎంఎల్ జూపూడి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి బిజెపి తూట్లు

మొదటి పేజీ తరువాయి

అగ్రకుల ఆధిపత్యాన్ని, మత ఆధిపత్యాన్ని స్థాపించడమే కాకుండా పదిమంది కూడా లేనటువంటి కొద్ది మంది సంపన్నపరులు, ప్రధాని మోడీకి బినామీ వ్యక్తులుగా వ్యవహరిస్తున్న అదాని, అంబాని, టాటా, బిర్లా వంటి ఆరు కుటుంబాలు, ప్రపంచ స్థాయిలోనే ఒకటి, రెండు, మూడూ స్థానాల్లో ఉన్నటువంటి వారు ప్రజల జేబులను లూటీ చేస్తున్నారన్నారు. శ్రమను లూటీ చేస్తూ, విభేదాలను, అనైక్యతను సృష్టించి ,ప్రజలపై దాడులు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. మన రాష్ట్రంలో అధికారం కోసం మాట ఇచ్చి మడమతిప్పను అని చెప్పి అధికారంలోకి వచ్చిన సిఎం మద్యం ఏరులై పారుతుందన్నారు. ప్రజలకు ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరో వైపు విద్యుత్తు, గ్యాస్, పెట్రోల్ ఛార్జీలు పెంచడమేకాకుండా ఇంటిపన్ను పెంపుదల చేసిందన్నారు. చివరకు చెత్తమీద సైతం పన్ను ఈ వైసిపి ప్రభుత్వం విధిస్తుందన్నారు. నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు.

సిపిఎం అభ్యర్ధి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి కావాలని, అనేక ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటాలు, ఉద్యమాలు, పాదయాత్రలు చేసిందన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్, రామాయపట్నం పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం సేకరించిన భూసేకరణలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లింపుల కోసం, రాళ్లపాడు ప్రాజెక్టు నిర్మాణం కోసం పోరాటాలకు శ్రీకారం చుట్టింది సిపిఎం అన్నారు. జెన్కో పరిశ్రమను ప్రయివేటీకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే దానికి వ్యతిరేకంగా కార్మికవర్గంతో కలిసి సిపిఎం పోరాటం చేసిన ఫలితమే ప్రయివేటీకరణ కాకుండా నిలుపోగలిగామన్నారు.నగరంలో మున్సిపల్ వర్కర్స్,అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి సాధించుకున్నామన్నారు. వైసిపి ప్రజా వ్యతిరేక పనులకు పాల్పడుతుందని, సంస్కరణల పేరుతో ఇంటి పన్ను పెంపుదల, మంచినీటి పన్ను పెంపు, విద్యుత్ ఛార్జీలు పెంపుదలకు పాల్పడిందన్నారు. అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత క్రిస్టియన్, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం అలుపెరుగని పోరాటం చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వెసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం నాయకురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, టి.శివకుమారి, కెపి.పెంచలయ్య, పి.సూర్య నారాయణ, పి.బాబు రెడ్డి, వేగూరు.వెంకయ్య, కాల్తిరెడ్డి రమణమ్మ, ఆల్లంపాటి.శ్రీనివాసులరెడ్డి, టి.నారాయణ, అర్.శ్రీనివాసులు, కర్తం. బాబు, కత్తి.చిన్న, గోతం.మురళి, శేషయ్య, మాదాల రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు పాల్గొన్నారు.

39,40,54,13,14,16,15, డివిజన్లలో కొండా ప్రసాద్, ఎన్.మాలకొండయ్య, జి.నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శెట్టిగుంటరోడ్డు, మైపాడు రోడ్డు సెంటర్‌లలో ప్రచారం చేశారు.కార్యక్రమంలో చేతి వత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ మున్నూరు భాస్కరయ్య, రాష్ట్ర నాయకులు గుంజి దయాకర్, జిల్లా నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

మొదటి పేజీ తరువాయి

కొందరు వ్యక్తులో, మరికొంత మంది స్వామీజీలు రకరకాలైనటువంటి మాటలు మాట్లాడుతూ ఒక మతానికి వ్యతిరేకంగా, ఒక ప్రాంతానికి వ్యతిరేకంగా అందులోనూ ముఖ్యంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టేవిధంగా ప్రసంగాలు చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఆయన మంత్రి వర్గంలోని మంత్రులు అటువంటి మాటలు మాట్లాడుతున్నారన్నారు. దీనిని ప్రజలు క్షమించి ఈ అధికార పార్టీకి ఓట్లు వేసి తిరిగి అధికారాన్ని కట్టబెడితే మాత్రం ఇటువంటి మాటలు కేవలం అక్కడక్కడా ఉండేటటువంటి రాజకీయ కార్యకర్తలు, మతానికి సంబంధించినటువంటి కార్యకర్తలు, ఆ సంస్థలకు సంబంధించినటువంటి కార్యకర్తలు మాట్లాడటం కాదు.. ప్రధాన మంత్రి బయట మాట్లాడటం కాదు.. ఆగష్టు 15వ తేదీన ఏకంగా ఎర్రకోట మీదకు ఎక్కి ఇటువంటి పిలుపు నిచ్చే ప్రమాదం ఉందన్నారు. మణిపూర్ ప్రాంతంలో జరుగుతున్న మారణకాండ, మారణహోమం మిగిలిన రాష్ట్రాలలో జరిగేటటువంటి అతిపెద్ద ప్రమాదం దేశంలో పొంచి ఉందన్నారు. దేశ రాజ్యాంగ విలువలను, ఆర్థిక వ్యవస్థను, సామాజిక వ్యవస్థను కాపాడుకోవాలంటే నేడు అధి.కారంలో ఉన్న పార్టీని, ప్రభుత్వాన్ని, నాయ కత్వాన్ని ఇంటికి పంపించి తీరాల్సిం దేనన్నారు.

మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇవ్వడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం కాదన్నారు. ఏ దేశంలో లేని విధంగా భారతదేశం పెనుప్రమాదంలో చిక్కుకు పోయిందన్నారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేసి చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ట్రస్టు చైర్మన్ చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ నేడు భారత దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. దేశానికి రాజ్యాంగ రక్షణ సైతం బిజెపి పాలనలో ప్రమాదంలో పడిపోయిందన్నారు. దేశంలో నియంత్రృత్వ పోకడలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ ఎన్నికలే దేశంలో చివరి ఎన్నికలన్న వాదనలు సైతం వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ రక్షణకు, ప్రజాస్వామ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని పిలుపు నిచ్చారు. మోడీ గ్యారెంటీ అన్న మాటలతో దేశంలో ఏక వ్యక్తి నియంతృత్వ పాలన సాగుతుందన్నారు. ఎలక్ట్రోలర్ బాండ్ల రూపంలో కోట్లాది రూపాయలను తీసుకోని ప్రభుత్వాన్ని, ఎంఎల్ఎలను, ఎంపిలను కొనడం, ప్రభుత్వాలను మార్పు చేయడం వంటి విధానాలకు పాల్పడు తుందన్నారు. డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టరు బి.రాజేశ్వరరావు మాట్లాడుతూ 2014 నుంచి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు సార్లు అధి కారంలోకి వచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం అభివృద్ధే ప్రధాన అంశంగా భావించి అన్ని రకాల పార్టీలు, అన్నిమతాలు పయనిస్తూ భారత దేశం భిన్నత్వంలో ఏకత్వంలాగా ముందుకు సాగామన్నారు. నేడు భారత దేశాన్ని అన్ని జాతులు, అన్ని మతాలు ఐక్యంగా ఉండేందుకు మరో స్వాతంత్ర సమరం జరపాల్సిన పరిస్థితి వచ్చిందేమో అని అనిపిస్తుందన్నారు. అటువంటి స్థితిలో మన దేశం గడ్డు పరిస్థితిని ఎదుర్కొం టుందన్నారు. ఈ నేపథ్యంలో 'నేటి భారతం – సవాళ్లు ' అన్న అంశంపై సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాము భావిస్తున్నామన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్

మొదటి పేజీ తరువాయి

అధికారుల కేటాయింపు, రిజర్వ్ సిబ్బందిని ఆన్‌లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి కేటాయించారు. వీరంతా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధులు నిర్వహించనున్నారు. ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఒ లవన్న, సిపిఓ సాల్మన్ రాజు, ఎన్ఐసి డిఐఓ సురేష్ కుమార్, కలెక్టరేట్ అధికారులు సుబ్రహ్మణ్యం, మధుసూదన శర్మ పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

సొంతగూటికి చేరిన కందుకూరు పట్టణంలోని 5 వ వార్డు కు చెందిన కట్టా వెంకట నారాయణ, కట్టా శ్రీధర్, గేరా చంద్రశేఖర్, పల్లె భానుచందర్,రాంబాబు, బలిమి అజయ్ కుమార్, పాలూరి రామకష్ణ తెలుగుదేశం పార్టీ ని వీడి కట్ట శరత్ కుమార్ ఆధ్వర్యంలో కందు కూరు నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ బుర్రా మధు సూదన్ యాదవ్ సమక్షంలో వైసిపిలో చేరారు.

జగన్ మేనిఫెస్టో ఫ్లాప్ అయింది..

మొదటి పేజీ తరువాయి

20వేల మంది ముస్లిములతో పాటు నెల్లూరు పట్టణంలోని ముస్లింల పెళ్లిళ్లు, ఫంక్షన్లకు ఈ మందిర్ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఐదేళ్ల పాలనలో ముస్లిముల కోసం జగన్ రెడ్డి ఒక్కటైనా ఇలాంటి భవనం కట్టించాడా? దుల్హన్ పథకం అమలు చేశారా అన్నారు. నిత్యావసర ధరలు, కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్ను, పెట్రోల్ డీజిల్ ధరలు, పెంచేశారు. ముస్లిములలో మద్యం తాగే వారు చాలా తక్కువ కాబట్టి నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటాలా డుతున్నారు. విదేశీ విద్య విధానంతో 527 మంది విద్యార్థులకు రూ.15 లక్షల ఆర్థిక సాయం అందించామని, . ప్రతేడాది 10వేల మంది రూ.3 లక్షల రుణం ఇప్పించామన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డలపై దాడులు పెరిగాయన్నారు. ముస్లిములపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయన్నారు. 50 మందిపైన దాడి చేశారని గుర్తు చేశారు. నంద్యాల అబ్దుల్ సలాంని దొంగగా ముద్రించి వేదించడంతో ఆత్మహత్య చేసుకోవాలని చూస్తే మీ కుటుంబ సభ్యులను సైతం వేధిస్తామని పోలీసులు హెచ్చరించడంతో నలుగురు రైల్వే ట్రాక్ మీద ఆత్మహత్య చేసుకున్నారన్నారు. . అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేస్తే అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారు. సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు పార్లమెంట్ లో కేంద్రానికి వైసిపి సపోర్టు చేసిందని, . ఏ2 విజయసాయిరెడ్డి బిల్లుకు మద్ధతుగా సంతకం కూడా పెట్టారన్నారు. . ఇప్పుడు ముస్లిములకు టిడిపి అన్యాయం చేస్తుందంటూ నాటకాలాడుతున్నారన్నారు ఐదేళ్లల్లో దుర్మార్గమైన పాలన చేశారని, . దాడులు ఎందుకు చేశారని ప్రశ్నిస్తే నామీద కేసు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. అసెంబ్లీలో నా కుటుంబ సభ్యులను అవమానించినందుకు గౌరవ సభలో మళ్లీ సిఎం అయ్యాకే అడుగు పెడతానని శపథం చేశానన్నారు. కూటమి సూపర్ సిక్స్ అయితే జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్. అయ్యిందన్నారు.

కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తామని, . తల్లికి వందనం ఒక్కో విద్యార్థికి రూ.15వేలు చొప్పున ఎంత మంది విద్యార్థులుంటే అందరికి ఇస్తామన్నారు. . ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తామన్నారు. వాలంటీర్లకు రూ.5వేలు ఇచ్చి జగన్ మోసం చేశారని,. తాను రూ.10 ఇచ్చేందుకు నిర్ణయించుకున్నామన్నారు. అంతేకాకుండా వాళ్లల్లో స్కిల్స్ పెంచి రూ. లక్ష సంపాదించేలా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు నగర అభ్యర్థి పి. నారాయణ, నెల్లూరు రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ మంత్రి టి.రమేష్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌సి బూదాటి రాధయ్య, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.ఆయనకు ముస్లిం పద్ధతిలో సన్మానం చేశారు.

టిడిపిలో పలువురు చేరిక

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు

ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గట టిడిపిలో అనేక మంది చేరుతున్నారు. ఆదివారం కందుకూరులోని పార్టీ కార్యాలయంలో, పలు గ్రామాల వైసీపీ నేతలు, కార్యకర్తలు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కండువాలు కప్పుకున్నారు.

పందలపాడు నుంచి... కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నేత కంజుల వెంకటరామి రెడ్డితోపాటు ఆయన ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం గూటికి చేరారు.మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూనం సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు గుళ్లా శ్రీని వాసులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకట రమణయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, బుస్సారెడ్డి కష్ణారెడ్డి, రావెళ్ల వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో అప్పాడి వెంకటేశ్వర్లు, పొన్నాడి వెంకటేశ్వర్లు, పొన్నాడి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, చింతా చిన్న వెంకటేశ్వర్లు, అయిల శేషయ్య, వెంకటేశ్వర్లు, ఇంకా పలు కుటుంబాల వారు టిడిపిలో చేరారు.

చాకిచెర్ల నుంచి : ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ నేత సుదర్శి సాంబ య్య ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పార్టీలో చేరారు.గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, ఎందోటి శ్రీను, సుదర్శి శ్రీను, మిరియం భాస్కర్, నాయ కులు తాటితోటి రవి, కేశవులు, మట్టెపు రామకష్ణయ్య, సుదర్శి కళ్యాణ్, సుబ్బారావు, సురేష పాల్గొన్నారు.

రాళ్లపాడు నుంచి... లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీలోని రాళ్లపాడు గ్రామానికి చెందిన 10 ఎస్సి కుటుంబాల వారు నాగేశ్వరావు సమక్షంలో పార్టీలో చేరారు. గ్రామ నాయకుడు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి ముసలయ్య, బోడి సురేష్ ఉన్నారు.

లింగసముద్రం :మండలంలోని వాకమల్ల వారి పాలెం గ్రామంలో 25 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఆదివారం నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపి నాయకులు ఉత్పత్తి బాబురెడ్డి, మునగల నారపరెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మరో 20 కుటుంబాలు వైసిపిని వీడి త్వరలో టిడిపిలో చేరుతాయని వారు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి

టిడిపిలో 50కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేస్తానని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులెదురైనా తాము అండగా ఉంటామని కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు.కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ డాత్రి నగర్ ప్రాంతంలో అదివానం రాత్రి కన్స్ట్రక్షన్స్ అధినేత డి. శ్రీనివాసులు నాయుడు, అదే ప్రాంతానికి చెందిన మరో కన్స్ట్రక్షన్స్ అధినేత బొల్లినేని వారి ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు పైగా స్వచ్ఛందంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికి ఆమె పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.


మాట్లాడుతున్న కోవూరు టిడపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపైన, తమపైన పూర్తిస్థాయిలో నమ్మకం పెట్టుకున్న పార్టీలో చేరుతున్న వారికి సముచిత స్థానం కల్పించడమే కాకుండా వారు చెప్పే సమస్యలను సానుకూలంగా పరిష్కరించేలా తమవంతు చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ పార్టీలో అనేకమంది నేతలు కార్యకర్తలు ఇమడలేక స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని, వారందరికీ ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతున్నామన్నారు.ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు ఇక్కడే సమర్థుడని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. నిన్న వైసీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో కొత్తదనం ఏమీ లేదని, పింఛన్లు కూడా దశల వారీగా చేస్తానని చెప్పారని. గతంలో కూడా అధికారం రాగానే పింఛన్ పెంచుతానని చెప్పి దానిని కూడా దశలవారీగా పెంచారన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుండన్నారు. ముఖ్యంగా మహిళలు సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైసీపీలో అగ్రనేతల దాడులకు, విమర్శలకు తట్టుకోలేక ఎంతోమంది స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరుతున్నారని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విన్నకోట రాధాకృష్ణ, రమేష్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, సీహెచ్ అనిల్, పెద్దఎత్తున నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కోవూరు

ఈ ఐదేళ్లలో తాము అభివృద్ధి చేసి ఉంటే.మీకు మంచి జరిగి ఉంటే తమకు ఓటు వేయాలని ధైర్యంగా చెప్పిన ఏకైక నాయకుడు నిజమైన ప్రజా నేత జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం వడుగుపాడు పంచాయతీలో, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తితో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ప్రజలు ప్రశాంతిరెడ్డిని ఆదరిస్తే ఈ నియోజకవర్గంలో అశాంతి నెలకొనే ప్రమాదం ఉందన్నారు. అవినీతికి పాల్పడి అక్రమంగా సంపాదించిన ప్రభాకర్ రెడ్డికి కూడా కేసులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు వచ్చిన ఈ వేమిరెడ్డి దంపతులు.. ఎన్నికలు అయ్యాక మీరు కనబడరన్నారు. నిత్యం ప్రజాసేవలో ఉంటూ 9 సార్లు నల్లపరెడ్డి కుటుంబాన్ని ఈ నియోజకవర్గ ప్రజలు ఆదరించారని, ఈ సారి కూడా గెలుస్తానన్నారు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. పడుగుపాడు పలు ప్రాంతాల్లో పూలవర్షం కురిపిస్తూ స్వాగతించారు. కార్యక్రమంలో శ్రీలత, వడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, కాటంరెడ్డి దినేష్ రెడ్డి, శివుని నరసింహారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, కవర గిరి శ్రీలత, సర్పంచ్ లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నకోవూరు వైసిపి అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న విక్రమ్‌రెడ్డి

సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మరింత లబ్ధి చేకూరే విధంగా మేనిఫెస్టోను విడుదల చేశారని, దాని ద్వారా సంక్షేమం మరింతగా అభివృద్ధి అందుతుందని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం చేజర్ల మండలం తిమ్మాయపాళెం, ఉలవపల్లి, పుట్టుపల్లి, ఓబులాయపల్లి, కొండలరాయుడుకండ్రిక, పాతపాడు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెంబర్ 1గా నిలిపేందుకు జగనన్న సంకల్పించారని, తప్పకుండా రానున్న ఐదేళ్ల కాలంలో సాకారం చేస్తారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కూడా ఎంపి, ఎంఎల్‌ఎ రెండు ఓట్లు వేసి తమను గెలిపించి వైసిపికి భారీ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, జెసిఎస్ కన్వీనర్ పూనూరు బాల గంగాధర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు వంశీకృష్ణారెడ్డి, మహమ్మద్ రఫీ తదితరులున్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రతి పేద కుటుంబానికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఎక్కడ చూసినా జగన్ ప్రభంజనమే కనిపిస్తుందని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పబ్బులేటి పల్లి పంచాయతీలోని చింతోడు, ఉప్పరోల పల్లి గ్రామాల్లో పర్యటించి నెల్లూరు ఎంపిగా వేణుబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్‌ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ప్రజలు నమ్మిన మెచ్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కాబట్టి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చి నెరవేర్చిన దాఖలాలు లేవని, మరోసారి చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగాల రామచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దినేని శ్రీనివాసులు, వైసిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, అల్లూరి రెడ్డి, చెన్నయ్య, ఆకుల శ్రీను, పిడుగు నవీన్, ఓంకారం శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని కృష్ణంపల్లెలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, ఎంపిపి మురళి పద్మజ వినయ్‌రెడ్డి మండల నాయకులతో విస్తృత పర్యటన చేపట్టారు. ఆదివారం కృష్ణంపల్లి కాలనీ ఎస్‌సి కాలనీలో జగన్మోహన్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం మళ్లీ అందాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలంటే ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, ఉదయగిరి ఉపసర్పంచ్ ముర్తుజా, యువనాయకులు కల్లూరి రాజారెడ్డి, ఉప్పుటూరి హరి, ఉప్పుటూరి శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

'కాకాణి'కి ఓటమి తప్పదు'

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలం లోని సర్వేపల్లి గ్రామంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమిరెడ్డికి గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు. సర్వేపల్లి ఆడపడుచులు, ప్రజలు అడుగడుగునా సోమిరెడ్డికి హారతి నీరాజనాలతో బ్రహ్మరథం పట్టారు. సోమిరెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి సర్వేపల్లి గ్రామస్తులు నుండి విశేష స్పందన వచ్చింది. ఆయన మాట్లాడుతూ మంత్రి కాకాణికి ఓటమి తప్పదన్నారు. జిల్లాలో ఎక్కడ లేని స్థాయిలో మండలంలో జరిగిన గ్రావెల్ మాఫియా భూకంభ కోణాలు ఎక్కువగా జరిగాయని తెలిపారు.

30 వార్డులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

స్థానిక 30వ వార్డులో రెండో విడతగా రేపు జరగబోయే శాసనసభ ఎన్నికలకు ప్రచారంలో భాగంగా వైసిపికి మద్దతుగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి అదే విధంగా పార్లమెంటు అభ్యర్థి విజయసాయి రెడ్డికి మద్దతు తెలుపుతూ స్థానిక తటవర్తి వారి వీధి, అన్నదాతవారివీధి, దొరస్వామి వారి వీధి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంట్లో లబ్ధి పొందిన లబ్ధిదారులు చాలా సంతోషంగా వారందరూ కూడా స్వాగతించారు.

ప్రశాంతిరెడ్డిని విమర్శించే స్థాయి కాదు

ప్రజాశక్తి-కోవూరు

ఆవుల వాసును, ముఖ్యంగా కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదని జలజీవన్ మిషన్ మాజీ డైరెక్టర్ విన్నకోట రాధాకృష్ణ, వావిళ్ల భాస్కర్లు విమర్శించారు. స్థానిక లక్ష్మీనారాయణ పురం ప్రాంతంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వరదల సమయంలో అందరినీ ఆదుకున్న ఆవుల వాసును జోరీగా విమర్శించడం వైసీపీ నాయకులకు తగదన్నారు. విడవలూరు మండలం నుంచి వచ్చి ఇక్కడ పెత్తనం చేయడం ఆ నాయకులు విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఊరు కోట కాదా.. వారి భర్తది విడవలూరు మండలం కాదా.. వారు వచ్చి ఇక్కడ రాజకీయాలు చేయవచ్చా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఉమ్మడి టీడీపీ, అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇటీవల కాలంలో ఈ ప్రాంత ప్రజలకు రేషన్ సక్రమంగా రాలేదని విమర్శిస్తే.. దానిపట్ల కూడా ఈ నాయకులు ఉలిక్కి పడడం ఎంతవరకు సబబన్నారు. ఇటీవల నేతాజీనగర్లో జరిగిన ప్రశాంతిరెడ్డి ర్యాలీ కార్యక్రమానికి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు హాజరై ఆమెకు బ్రహ్మరథం పడితే దానిని చూసి జీర్ణించుకోలేక సామాజిక సేవలో తరిస్తున్న' వేమిరెడ్డి దంపతులను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా ఆ నేతలు అవాకులు, చవాకులు మానుకోవాలని బుద్ధిగా హితవు చెప్పారు. తామేమీ వారిలా ప్రకృతి వనరులను దోచుకోలేదన్నారు. కార్యక్రమంలో నేతలు కె.గోపి, పామంజి శ్రీను. పవన్, శ్రీహరి, అమీర్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వైసిపిలో 40కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు

సౌత్ మోపూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సతీష్ కుమార్, కిరణ్ రెడ్డి, మన్నవరం మల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి తదితరుల సహకారంతో ఆ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వైసిపిలో చేరాయి. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వైసిపిలో స్వచ్ఛందంగా రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి చేరుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలవేళ సౌత్ మోపూర్ గ్రామం నుంచి 40 కుటుంబాల వారు ఆదివారం రూరల్ వైసిపిఎంఎల్‌ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీకండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరిన సౌత్ మోపూరు గ్రామస్తులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. పార్టీలో చేరిన వారందరికీ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి అండగా ఉండి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో వారందరికీ సముచితమైన స్థానం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, సౌత్ మోపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
సోమవారం 29
ఏప్రిల్ 2024

స్వతంత్ర అభ్యర్థి 'కోసూరు' ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన మాజీ సర్పంచ్, స్వతంత్ర అభ్యర్థి కోసూరు నారాయణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం పీక్ స్టేజికి చేరుకోకుండానే ప్రధాన రాజకీయ పార్టీలు నువ్వా-నేనా అంటూ ప్రచారం నిర్వహిస్తున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలకు ఏ మాత్రమూ తీసిపోని విధంగా వినూత్న శైలిలో స్వతంత్ర అభ్యర్థి నారాయణ చేస్తున్న ప్రచారం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. తాను కాదు మీరు గెలవాలంటూ నారాయణ సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలను ఉద్దేశించి చేస్తున్న మెసేజ్ అందరినీ ఆలోచింప చేస్తోంది. ఏదేమైనా ప్రధాన రాజకీయ పార్టీలు వైఎస్సార్ కాంగ్రెస్, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ధీటుగా స్వతంత్ర అభ్యర్థి నారాయణ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ, టీడీపీ అసమర్థ పాలనలతో విసిగి వేసారి పోయిన ప్రజలు తనను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని నారాయణ ధీమా వ్యక్తం చేశారు.

సార్వత్రిక సంగ్రామం

పలుచోట్ల టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

సార్వత్రికఎన్నికలు నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం చిన్నమాచనూరు, నెర్దనపాడు, పోలిరెడ్డి పల్లి, నాగూరు పాడు, పెదమాచనూరు, కదిరినేనిపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలిరెడ్డిపల్లి పొలాలకు వెంగంపల్లి చెరువు నీళ్లను వాడుకుంటున్నారు కానీ చెరువు పనులు చేయక అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గతంలో విజయరామిరెడ్డి ఎంఎల్ఎగా ఉన్నప్పుడు ఆ చెరువుకు ప్రాధాన్యతనిచ్చారన్నారు. సోమశిల హైలెవెల్ కెనాల్ మంజూరు అయిన తర్వాత అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాల్సి ఉండగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. రెండేళ్లలో పూర్తి కావలసిన సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు మొదలు పెట్టి 10ఏళ్లు అయినది కానీ మొదలు పెట్టిన పనులు పూర్తి చేయలేదన్నారు. మట్టి పనులు చేపట్టారని తెలిపారు. ఈ పనుల వల్ల చేసే వాళ్లకు చేయించే వాళ్లకు ప్రయోజనం ఉంటుందన్నారు. కమీషన్లు దండుకోవడం తప్ప ఈ ప్రాంతంలో ఉండేగా పొలాలకు ఉపయోగం చేయలేదని విమర్శించారు. పోలిరెడ్డిపల్లి నుండి పెదమాచనూరు వరకు తారు రోడ్డు, వయా నాగరాజుపాడు ఎస్సీ కాలనీలను కలుపుతూ పోలిరెడ్డి పల్లి చెరువుకు సోమశిల రింగు రోడ్డు కలుపుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి సరఫరా, కంకులపాడుపల్లిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, పెదమాచనూరు పాత చెరువును అభివృద్ధి, కొత్త చెరువును చేసి సోమశిల జలాలను సరఫరా చేయాలి. చినమాచనూరుకు 7ఏ విధత భూ పంపిణీ ఎన్నికల కోడ్ అమలు కావడంతో లబ్ధిదారులకు ఇప్పటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదన్నారు. నాగూరు పాడు చెరువును సోమశిల జలాలు, రోడ్లు, పోలిరెడ్డిపల్లి గ్రామానికి సిమెంటు రోడ్లు, చెరువు అభివృద్ధి, సాగుకు పనికి వచ్చే బయలు భూములను లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. ఉన్న చెరువుల కట్టలు, కలుజులను బలోపేతం చేసినట్లయితే ఎక్కువ నీటిని నిల్వ చేయవచ్చన్నారు. ఆనాడు చిత్తశుద్ధి ఉంది కాబట్టి 5టిఎంసిల నీటిని నిల్వ చేసే సామర్థ్యంతో ఆ కాలువ తీసుకురావాలని సంకల్పంతో హై లెవెల్ కెనాల్ పనులు ప్రారంభించామన్నారు. మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి లేకుండా రచ్చబండ వద్దకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. తన హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసాను కాబట్టి ఈ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఆనంకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. మూడు తరాలు పార్లమెంటు సభ్యులుగా ఉండి ఏమీ చేయలేదన్నారు. రిజిస్టర్ ఐన ప్రజల ఆస్తుల పత్రాలు ముఖ్యమంత్రి జగన్ దగ్గర, జెరాక్స్ కాపీలు ప్రజల దగ్గర ఉండేలా జిఒ తీసుకొచ్చారన్నారు. ఆ ఆస్తులను అమ్మాలన్నా.. కొనాలన్నా.. మనకు హక్కు లేకుండా చేశారన్నారు. రైతులు దోపిడీకి గురవుతున్నారని అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించాలన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.3వేలు భృతి అందజేస్తుందన్నారు. ప్రతి కుటుంబంలో చదువుకుంటున్న బిడ్డలకు నెలకు రూ.15వేలు అందిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని చెప్పి రూ.7వేలు ఇచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు ఇవ్వగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.7వేలు ఇచ్చి రూ.13వేలు తానే ఇచ్చానని చెప్పుకుంటున్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు సంవత్సరాలు అందజేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టో పచ్చి బూటకమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వ తాతలకు రూ.4వేలు పెన్షన్ అందజేస్తూనే ఏప్రిల్ మే పెన్షన్ కూడా అందజేస్తామన్నారు. ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానంద రెడ్డి, ఎంపిటిసి బాల గురవయ్య, నాయకులు కొమ్మి జయచంద్ర, పావులూరి సాయి, గురవారెడ్డి, తల్లపనేని శ్రీనివాసులు, ఈశ్వర్ రెడ్డి, పావులూరు సుందర రామయ్య, నరసింహులు నాయకులు పాల్గొన్నారు.



మర్రిపాడులో 'ఆనం' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని చిలకలమర్రి గ్రామంలో బీసీ కాలనీ, ఎస్సి కాలనీలో మండల టిడిపి అధ్యక్షురాలు ఆదివారం మునగపాటి సునీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన సొంత గ్రామం కావడంతో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అమలు చేయబోయే పథకాలు గురించి ఆమె ప్రజలకు వివరించారు. మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఓటు వేసి ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మునగపాటి సుబ్బరాజు, నంది మండలం వెంకటరాజు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత (ఎ య ా ణ ం కల్పించనున్నట్లు సోమశిల మాజీ ఎంపిటిసి టిడిపి నాయకులు యోగు పెంచలయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలం సోమశిల గ్రామంలోని ప్రాజెక్టు కాలనీలో తెలుగుదేశం బూత్ లెవెల్ ఏజెంట్ పోకల శ్రీనివాసు రెడ్డి ఆధ్వర్యంలో యోగి పెంచలయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కాలనీలోని ఇంటింటికి వెళ్లి ఆరు పథకాల పత్రాలను ప్రజలకు అందజేశారు. మహిళలకు సంవత్సరానికి మూడు గ్లాసులు, తల్లి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా రూ.15వేలు చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ప్రజలకు వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు ముక్కు పుల్లయ్య, కె.నరసింహులు, పార్థసారథి నాయుడు, పొంగూరు మురళి, ముక్కు నాగరత్నం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి : స్థానిక 20వ వార్డులో ఆదివారం జనసేన పట్టణ అధ్యక్షుడు పబ్బా సాయివిఠల్, అలా శ్రీనాథ్, వారి బృందం, 20వ వార్డు ఇన్‌ఛార్జి పసుపులేటి పెంచలయ్య కలిపి 20, 21, 24, 27 వార్డుల్లో కో ఆర్డినేటర్ తిరివీధి ప్రసాద్‌తో కలిసి ప్రతి ఇంటికి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వైసిపిలోని గ్రూపులకు ఆ ఇద్దరే కారణం..

- కొలిక్కి రాని వివాదం

ప్రజాశక్తి-కొండాపురం

వైసీపీలో అసంతృప్తికి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి శిష్యులైన మండల ఉన్నత పదవులు అనుభవిస్తున్న ఆ ఇద్దరే కారణమా అంటే అవునని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మేకపాటి అనుచరులుగా ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులు 19 పంచాయతీలలో తమ మార్కు రాజకీయాన్ని చూపించారు. ఈ క్రమంలో పంచాయతీ జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎన్నికల రావడంతో ముందుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు తమ పార్టీ అధికారంలో ఉందని ధైర్యంతో శ్రమించి ధనం వెచ్చించి పంచాయతీలను గెలుచుకున్నారు. గెలిచామన్నా ఆనందం కొన్ని పంచాయతీలలో నామమాత్రంగానే మిగిలింది. అనంతరం జరిగిన జెడ్‌పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో కూడా వైసిపి ఎక్కువ స్థానాలలో విజయం సాధించింది. దీంతో వెల్లావు వెంకట్రావు జెడ్‌పిటిసిగా బొడ్డు అనురాధ ఎంపిపీగా బాధ్యతలు చేపట్టారు. అయితే వీరు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మండల వ్యవహారాన్ని పార్టీ బాధ్యతలను జెడ్‌పిటిసి ఎంపీపీ భర్త బొడ్డు మాధవ రెడ్డి చూసుకునేవారు. వీరికి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అండ దండలు దండిగా ఉండడంతో వీళ్ల చెప్పిందే మండలం లోని అన్ని డిపార్ట్మెంట్ల లో వేదంగా ఉండేది. ఈ క్రమం లో కొమ్మి రేణ మాల చింతలదేవి మర్రిగుంట గానుగపెంట పంచాయతీల నాయకులు వీరి నాయకత్వాన్ని విభేదించేవారు. ఈ క్రమంలో ఈ పంచాయతీలో ఉన్న వారికి వ్యతిరేకంగా కొంతమందిని తయారు చేసుకుని వారి ద్వారా అక్కడ రాజకీయాలను నడిపారని ఆరోపణలున్నాయి. వీరిని వ్యతిరేకించిన వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందకుండా వారి గ్రామాలలో గ్రూపులను సెట్ చేసి ఈ ఇద్దరు మార్కు రాజకీయాన్ని మండలంలోని నేర్పారు. అంతేకాకుండా 19 పంచాయతీలలో కూడా వీరికి తెలియకుండా ఏ పనులు జరగకూడదని అధికారులకు హుకుం జారీ చేసేవారు. దీంతో ఈ పంచాయతీలలో ఉన్న నాయకులు నామమాత్రానికి అధికార పార్టీలో ఉన్నారా తప్ప అధికారాన్ని మూడేళ్లపాటు అనుభవించలేదు. వలంటీర్లు అంగన్వాడీ పోస్టులు, కాంట్రాక్టర్లు, రేషన్ బియ్యం తోలే బండ్లు ఒకటేమిటి ఏది కావాలన్నా వీళ్లకు కప్పం చెల్లిస్తేనే పనులు అవుతాయని అధికార వైసీపీ పార్టీలో పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా జెడ్‌పిటిసి సొంత గ్రామమైన సాయిపేటలో ఇసుక, మట్టి అంతెందుకు పింఛన్ కావాలన్నా మీరు అనుమతి లేనిదే అక్కడి పంచాయతీ కార్యదర్శి ముందుకు పోయే పరిస్థితి లేదు. ఈ క్రమంలో సాయి పేటలో ఇసుకకు సంబంధించి రసీదు బుక్కులను కూడా పోయాయని మభ్యపెట్టి పెద్ద ఎత్తున నగదు గోల్మాల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా మండల గ్రాండ్ కి సంబంధించి 36 లక్షలు జెడ్‌పిటిసి సొంత గ్రామమైన సాయి పేటకు మళ్లించి అంతంత మాత్రమే పనులు చేసి బిల్లులు చేసుకున్నారని కూడా మండల 19 పంచాయతీల సర్పంచులు వీరిపై గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి మొగ్గుచూపటంతో వీరికి బ్రేకులు పడ్డాయి ఈ క్రమంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా ఆ తర్వాత ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో మండలంలోని 19 పంచాయతీల నుండి అరకొర సహకరించారు తప్ప పెద్ద ఎత్తున బాధింపబడ్డవాళ్లు వారికి సహకరించలేదు. అంతేకాకుండా ఇటీవల కాలంలో చింతల్ దేవి సర్పంచ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇది ఇలాగే కొనసాగిస్తే పార్టీ దెబ్బతింటుందేమోనన్న ఆందోళనలో పడ్డ మేక పాటి కుటుంబం యువ నాయకుడు మేకపాటి అభినయరెడ్డి రంగంలోకి దిగి మండలాన్ని చక్కదిద్ద ప్రయత్నంలో పడ్డాడు. ఎక్కడికక్కడ పార్టీ అధికారంలో ఉండి బాధింపబడ్డ వాళ్లను గుర్తించి వారితో నేరుగా మాట్లాడి ముందు ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చాడు. ఈ క్రమంలో జెడ్‌పిటిసి సొంత పంచాయతీలో బిట్ వన్ బిట్ టు ఎంపీటీసీలతో మాట్లాడి మీకు జరిగిన అన్యాయం మాకు తెలిసిందని ఇకనుండి జరగకుండా చూసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. పార్టీ బాధ్యతలను అప్పగించడంతో కొంతవరకు పార్టీలో అలజ జడి సద్దుమణిగింది. అదేవిధంగా ఎంపీపీ సొంత గ్రామమైన నేకు నాంపేటలో కూడా ఇదే పరిస్థితి ఉండడంతో అపార్టీ సీనియర్ నాయకుడు మేడం బలరాం రెడ్డికి పార్టీ బాధ్యతలు అప్పగించారు. కొమ్మి గుడవలూరులో ఇప్పటికీ పరిస్థితి సర్దుబాటు కాలేదు. గ్రూపులు గానీ ఉంటూ ఆ పార్టీ శ్రేణులు పనిచేస్తున్నారు అంతేకాకుండా 19 పంచాయతీల్లోనూ ఇద్దరూ టిడిపికి కోవర్టులుగా ఉంటూ అధికార పక్షంలో ఉన్న వాళ్ళ కంటే వాళ్లకే ఎక్కువ పనులు చేశారని ఆరోపణలు ఉన్నాయి. బాధింపబడ్డ క్యాడర్ ఇప్పటికి అధిష్టాన పెద్దల పేద పూర్తి విశ్వాసం చూపలేక దూరంగానే ఉన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పార్టీకి భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. 2014 ఎన్నికల్లో 2500 ఓట్లు వెనకబడ్డ వైసిపి 2019 ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసే ఐదువేల ఓట్లకు పైగా మెజార్టీని ఈ మండలంలో సాధించింది. ఇప్పుడు అపరిస్థితి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. 20 రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పెద్దలు ఏ విధంగా వ్యవహరించి ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలో ఆలోచించే పనిలో పడ్డారు. అంతేకాకుండా సాయిపేట తరువాత అంత ఓటింగ్ ఉన్న పంచాయతీ గర్మినిపెంట లో కూడా రెండు గ్రూపులున్నాయి. వీళ్ల ఇప్పటికీ సర్దుబాటు కాలేదు. అక్కడ పంచాయతీ ఎన్నికల్లో 500 ఓట్లకు పైగా మెజార్టీతో వైసిపి విజయం సాధించింది. ఇప్పుడు ఉన్న మూడు గ్రూపులతో ఆ పార్టీ ఏ విధంగా నెట్టుకొస్తుందా అని అక్కడి ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. తనైనా మేక పట్టు కుటుంబం చొరవ తీసుకొని పార్టీకి కేడర్‌కు గట్టిగా భరోసా ఇస్తే తప్ప పరిస్థితి చక్కబడేటట్లు కనిపించడం లేదు. ఏం జరుగుతుందో అనేది ముందు ముందు వేచి చూడాల్సి ఉంది.ఇది ఇలా ఉంటే ప్రతి పక్ష టిడిపి గ్రూపులుగా ఉన్నప్పటికి అసమ్మతి వైసిపి నాయకులను రహస్యంగా కలుస్తూ వారిని తమ వైపు తిప్పుకునేందుకు గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. ఇదే జరిగేతే వైసిపికి మండలంలో భారీగా నష్టం జరిగే అవకాశం ఉంది.

సాయిపేట ప్రచారంలో ఎడముఖం పెడముఖంగా ఉన్న వైసిపి నాయకులు

పలుచోట్ల వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో మళ్లీ వైసిపి అధికారం చేపట్టనుందని, ఫ్యాన్ స్పీడ్‌కు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కొట్టుకుపోవడం ఖాయమని ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి తల్లి మేకపాటి మణిమంజరి అన్నారు. ఆదివారం పట్టణంలోని 15వ వార్డులో వైసిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 15 వార్డులో గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన నవరత్నాలతో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జె సి ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిశేషయ్య, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ చిల్లూరు మంజూష, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, వైస్‌చైర్మన్ కోడూరు శ్రావణ్ కుమార్, మాజీ ఎఎంసి చైర్మన్ ఇందూరు వెంకట రమణా రెడ్డి, యువ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్య, నోటి విజయ జ్యోతి, తోకల తిరుపతమ్మ, శివ కోటారెడ్డి, పుచ్చలపల్లి రాధిక, గుడి సంధ్య, తుమ్మల త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి హామీని నెరవేర్చి ప్రజలు మెచ్చిన నాయకుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిలిచారని ఉదయగిరి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం బసినేనిపల్లి పంచాయతీలో మేకపాటి విజయ సంకల్ప యాత్రను ఆయన నిర్వహించారు. ఎంపి విజయసాయిరెడ్డి సహకా రంతో ఉదయగిరిని ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. మండల వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పిసి. అల్లూరు రాజు, చింతంరెడ్డి సుబ్బారెడ్డి, చింతం రెడ్డి పద్మావతి, చెరుకుపల్లి రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రతి పేద కుటుంబానికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఎక్కడ చూసినా జగన్ ప్రభంజనమే కనిపిస్తుందని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పబ్బులేటి పల్లి పంచాయతీలోని చింతోడు, ఉప్పరోల పల్లి గ్రామాల్లో పర్యటించి నెల్లూరు ఎంపిగా వేణుబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగాల రామచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దినేని శ్రీనివాసులు, వైసిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, అల్లూరి రెడ్డి, చెన్నయ్య, ఆకుల శ్రీను, పిడుగు నవీన్, ఓంకారం శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రజలకు చెప్పింది చెప్పిందే చేసే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డబల్ మేనిఫెస్టోపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నరన్నారు. ఈ నూతన మేనిఫెస్టోతో ప్రజలు 25 సంవత్సరాలు సుఖ సంతోషాలతో కుటుంబాలను గడుపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో చేపడుతున్న రోడ్‌షోలో ప్రజలు అబద్ధాల చంద్రబాబును నమ్మబోమని ప్రతి వాడలో మహిళలు ఘంటాపథంగా చెబుతున్నార న్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు దొంతిరెడ్డి జైసింహా రెడ్డి, మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం సోమశిల గ్రామంలో వైసిపి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినిమా హాల్ సెంటర్, ఎస్సి కాలనీ, ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు పోలిరెడ్డి, మహబూబ్ భాషా, గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన వెంకటరమణ, ముక్కు మస్తాన్‌గౌడ్, మునగపాటి సుబ్బరాజు, గుండు బోయిన కిష్టయ్య, రామిరెడ్డి, కోడి నాగశేషు, సిద్ధంరెడ్డి పెంచల్ రెడ్డి, ముక్కు సుబ్బరాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కాకర్ల సునీల్ ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి అభివృద్ధి విద్య, ఉద్యోగం, నిరుద్యోగ నిర్మూలన వలసల నివారణకు మహిళల ఆర్థిక అభివృద్ధికి సేవకుడు అన్న ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు ఒక్కఛాన్స్ ఇవ్వాలని తమ్ముడు కాకర్ల సునీల్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తమ్ముడు కాకర్ల సునీల్, కాకర్ల సురేఖ, మాజీ ఎంఎల్ఎ విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, టిడిపి నాయకులతో కలసి జనసేన బిజెపి నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం చర్చిలో అన్న గెలుపు కోసం చర్చి మత పెద్దలు చేపడుతున్న ప్రత్యేక ప్రార్థనలో కాకర్ల సునీల్ పాల్గొన్నారు. మండల కన్వీనర్ బయన్న వెంకటస్వామి, జనసేన జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర, మండల ఇన్‌ఛార్జి కల్లూరి సురేంద్ర రెడ్డి, జనసేన నాయకులు కుర్ర కృష్ణయాదవ్, పెట్లు కిరణ్ కుమార్, హరినాథ్, వాసు, ఫణీంద్ర, నవీన్ తదితరులున్నారు.

ముంచుకొస్తున్న ఎన్నికలు..!

- తీరు మార్చుకోని నేతలు

టిడిపి అధ్యక్షులు
సన్నారెడ్డి సురేష్ రెడ్డి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి
బొమ్మి సురేంద్ర

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎన్నికలు సమీపిస్తున్నా నాయకులు తమ తీరు మార్చు కోకపోవడంతో తెలుగు తమ్ముళ్లు ఛీ కొడుతున్నారు. ఎ న్నికలను దృష్టిలో పెట్టుకొని అంతర్గత కుమ్ములాటలు, విబేధాలు తా త్కాలికంగానైనా పక్కన బెట్టి ఐక మత్యంతో పార్టీ విజయం కోసం కృషి చేయాలి. కేవలం మరో రెండు వారాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో "ఎవరికి వారే యమునా తీరు" అన్న చందంగా నాయకులు వ్యవహరిస్తుండడంతో కా ర్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. తోటపల్లి గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా సన్నారెడ్డి సురేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టినపట్టి నుంచి మాజీ అధ్యక్షులు, ప్రస్తుత టీడీపీ రా ష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రల మధ్య ఆధిపత్య పోరు ప్రారంభం అ య్యింది. ఈ నేపథ్యంలో మండల టీడీపీ రెండు గ్రూపులుగా చిలిపోయింది. ఒక గ్రూపునకు సన్నారెడ్డి, మరొక గ్రూపునకు బొమ్మి నాయకత్వం వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలో టీడీపీ నిర్వహించే కార్యక్రమాల్లో తొలుత సురేంద్ర, సురేష్ రెడ్డిలు ఎడముఖం, పెడముఖం అన్న చందంగా వ్యవహారిస్తూ రావడం జరిగింది. ఆ ధిపత్యపోరు మరింతగా ముదరడంతో సురేష్ రెడ్డి పాల్గొనే కార్యక్రమాల్లో సురేంద్ర, సురేంద్ర పాల్గొన్న కార్యక్ర మాలకు సురేష్ రెడ్డి డుమ్మా కొడుతూ వచ్చారు. సురేష్ రెడ్డి, సురేంద్రల మధ్య సయోధ్య కుదిరిచ్చేందుకు టీడీపీ అధిష్టానం చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అ య్యాయి. విరిద్దరి మధ్య కొన సాగుతోన్న అంతర్గత పోరు ప్రభావం బీసీలపై పడింది. ఫలితంగా అప్పటి వరకు కలసి కట్టుగా ఉన్న బీసీలు రెండు గ్రూపులు విడిపోయాయి. ఈ నేపథ్యంలో బీసీల్లోని ఒక గ్రూపు (మ న్నెం జితేంద్ర గౌడ్) సురేష్ రెడ్డి వై పు, మరో గ్రూపు (ముత్యాలు శ్రీనివాసులు) సురేంద్ర వైపు మొగ్గు చూపాయి. అందుకు ఇటీవల తోటపల్లి గూడూరులో తెలుగు యువత అధ్యక్షులు మన్నెం కిరణ్ గౌడ్ అధ్యక్షతన, టీడీపీ అధ్యక్షులు సురేష్ రెడ్డి సారథ్యంలో జరిగిన ప్రత్యేక సమావేశానికి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగపట్నం సుధీర్ కు ఆహ్వానం లేకపోవడం కారణం. గంగ పట్నం సుధీర్ బొమ్మి సురేంద్ర గ్రూపు కాబట్టే ఉద్దేశ పూర్వకంగానే సమావేశానికి ఆహ్వానించ లేదని వినికిడి.పార్టీలో గ్రూపులు ఎన్ని ఉన్నా ఐకమత్యంగా ఉండాల్సిన బీసీలు రెండు గ్రూపులుగా విడిపోవడం విచారకరం. కీ రోల్ పోషించే ప్రధాన కార్యదర్శి లేకుండా సమావేశం నిర్వహించారంటే నాయకుల మధ్య విభేధాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర స్థాయికి ఎదిగిన బొమ్మి సురేంద్ర మండల స్థాయిలో ఆధిపత్యం కోసం పాకులాడడమే ఈ విభేధాలకు కారణమని తెలుగు తెలుగు తమ్ముళు చెబుతున్నారు. టీడీపీలోని అంతర్గత విభేదాలను ఈ ఎన్నికల్లో తమకు అను కూలంగా మార్చుకునేందుకు వైసీపీ పావులు కడుపుతున్నట్లు సమాచా రం. వైసీపీ కుట్రలు తెలుసుకున్న తెలుగు తమ్ముళ్లు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే "చావుతప్పి కన్నులొట్టబోయిన" చందంగా అధికారాన్ని పోగొట్టుకున్న నేపథ్యంలో టిడిపికి ఈ ఎన్నికల్లో గెలుపు ఎంతో ప్రతిష్టాత్మకం అనేది నిర్వి వాదాంశం. ఈ నేపథ్యంలో నేతలు ఒకటిగా కలిసి ముందుకు సాగకుంటే భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందనేది జగమెరిగిన సత్యం. దాంతో టీడీపీ అధిష్టానం జోక్యం చేసుకొని సురేష్ రెడ్డి, సురేంద్రల మధ్య సయోధ్య కుదిర్చి, రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి గెలుపుపై దృష్టి సారించాలని తెలుగు తమ్ముళ్లు, అభిమానులు ఆశిస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 25 యేళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - లింగసముద్రం

గురువులు నేర్పిన బతుకు పాఠాలు చదివి.. నైతిక విలువలను అవపోసనం గావించి.. విజ్ఞానం వైపు పరుగులు తీసి.. వివిధ రంగాల్లో, వృత్తుల్లో.. స్థిరపడి నాడు ఆడిన ఆటలు, పాటలు, మాటలను స్మరించుకుంటూ, గత జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల కలయికకు భలేరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదిక అయింది.

లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలోని భలేరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-99 బ్యాచ్ విద్యార్థుల కలయిక ఆదివారం పెద్దపవని గ్రామంలో జరిగింది. పాఠశాలలో చదువుకుంటూ ఐదు సంవత్సరాలు పాటు వివిధ జ్ఞాపకాలతో అనుభవాలతో పాఠశాల విద్యను పూర్తిచేసుకుని పాఠశాలను వీడిని తర్వాత వివిధ వృత్తుల్లో వివిధ రంగాలలో స్థిరపడి జీవిత గమ్యంలో పయనిస్తున్న పూర్వ విద్యార్థులు ఒకసారి అందరూ తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఎవరు, ఎక్కడ, ఏమి చేస్తున్నారో, యోగక్షేమాలు తెలుసుకునేందుకు సిద్ధమయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారి వివరాలను సేకరించి అందరిని ఒక చోటకు చేర్చేందుకు ఆహ్వాన కమిటీ నెల రోజులపాటు కృషి చేసి వారు వివరాలను సేకరించడంలో సఫలీకృతుల య్యారు. దాంతో 25 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలకు ఎంతో ఉత్సాహంతో వచ్చి ఆనాటి మిత్రులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలను వారు చేస్తున్న పనులను గురించి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థులు గురువులు యోగక్షేమాలు తెలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు.

గురువులకు ఘన స్వాగతం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన ఉపాధ్యాయులను పెద్దపవనిలోని బ్యాంక్ సెంటర్ నుండి వారికి ఘన స్వాగతం పలుకుతూ మేళతాళాలతో, పూలు చల్లుతూ గురువులను స్మరించుకుంటూ స్వాగతం పలికారు. పూర్వ విద్యార్థులు పలికిన అపూర్వ స్వాగతానికి గురువులు మంత్రముగ్ధులయ్యారు.



కె.మురళి మోహన్ పిడి, ముత్యాలాపాడు

నేను చిర్రికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ప్రస్తుతం పని చేస్తున్నాను. పెద్దపవని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని అదే పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా గతంలో పని చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. ముత్యాలపాడు నుండి రోజు పెద్దపవని వచ్చి చదువుకొని ఈ స్థాయికి రావడం జరిగింది. 25 సంవత్సరాల తర్వాత కలుస్తున్న పూర్వ విద్యార్థులు గురువులు గుర్తుండేలా చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందరినీ కలవడం చాలా సంతోషంగా ఉంది.

పి.తిరపతయ్య తెలుగు పండిట్, నరసాపురం, గుడ్లూరు మండలం.

25 సంవత్సరాల తర్వాత తనకు విద్య నేర్పిన గురువులను నా తోటి విద్యార్థులను కలవడం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. పెద్దపవని హైస్కూల్లో చదువుకున్న నేను ప్రస్తుతం పామూరు మండలంలోని ఇన్నిమెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను. మిత్రులందరినీ ఒక చోట తిరిగి చూడడం చాలా సంతోషాన్ని కలిగించింది.

ఆర్ వి జాల్లయ్య, లైన్‌మేన్, పెద్దపవని.

ఉలవపాడు గ్రామంలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్నాను. పెద్ద పవని గ్రామంలో ఉన్న హైస్కూల్లో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడ్డాను. ఆత్మీయ సమ్మేళనం పేరుతో అందరం ఒకసారి కలుద్దామని అందుబాటులో ఉన్న మిత్రులు చెప్పడంతో ఎంతో సంతోషాన్ని కలిగించింది. వారందరూ ఒకచోట రావడం వారితో మళ్లీ కలిసి మాట్లాడే అవకాశాన్ని కల్పించడం అదృష్టంగా భావిస్తున్నాను.

గొర్రెపాటి మధుర స్వప్న, జూనియర్ అసిస్టెంట్ మేదరమిట్లపాలెం

మేదరమిట్లపాలెం నుండి ప్రతిరోజు పెద్దపవని వచ్చి చదువుకోవడం జరిగింది. 25 సంవత్సరాలు తర్వాత మళ్లీ ఒకసారి గురువులతో కలిసి విద్యార్థులు అందరం కలవడం ఆనందాన్ని కలిగించింది. తాను ప్రస్తుతం కావలి పీజీ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాను. ఆత్మీయ సమ్మేళనంతో అందరినీ కలవడం సంతోషంగా ఉంది. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారందరూ ఒక చోటకి వచ్చి యేగక్షేమాలను తెలుసు కోవడం, గురువును సన్మానించుకోవడం మంచి పరిణామం.

నల్లపనేని శ్రీదేవి,చిన్నవని

ఆత్మీయ సమ్మేళనం అనగానే హైదరాబాదులో ఉండే నేను ఎప్పుడెప్పుడు వస్తాను. నాతో పాటు చదువుకున్న వారితో మాట్లాడతాను నాకు విద్య నేర్పిన గురువులను చూస్తాను అని ఆత్రుతగా ఉండేది. ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి రావడం చాలా ఆనందంగా ఉంది.

కె.మానస, ఉపాధ్యాయురాలు చిన్నపవని

చిన్నపవని నుండి ప్రతిరోజు పెద్ద పవనికి వచ్చి చదువుకొని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం వచ్చింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నాను. ఆత్మీయ సమ్మేళనానికి రావాలని మిత్రులు చెప్పడంతో చాలా సంతోషం కలిగించింది.

టిడిపిలోకి కాటంరెడ్డి అనుచరుడు

ప్రజాశక్తి-కావలి

మాజీ ఎంఎల్ఎ విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు, కావలి పట్టణ నాయకుడు గొట్టిపాటి మధుసూదన్‌రావు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. దాంతో విష్ణుకు భారీ షాక్ తగిలింది. మొన్నటి వరకు వైసిపిని విభేదించి, ఎంఎల్ఎ అరాచకాలను లేవనేత్తి, ఎంఎల్ఎ అనుచరుల దాడులతో ఇబ్బంది పడి, నేడు ఎంఎల్ఎ ప్రతాప్ రెడ్డి పక్కన విష్ణువర్ధన్ రెడ్డి చేరడం, ఆయనను గెలిపించాలని కోరడం జీర్ణించుకోలేని విష్ణు అనుచరులు ఒక్కొక్కరు విష్ణువర్ధన్ రెడ్డిని వీడి బయటకు వస్తున్నారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆయనకు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

ఆదర్శప్రాయుడు 'మంచికంటి'

ప్రజాశక్తి సీతారామపురం

పుట్టిన ఊరికి సేవ చేయాలనే సదుద్దేశంతో టఔద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసి పేదలను ఆదుకుంటున్న మంచి కంటి సుబ్రహ్మణ్యం సేవలో అందరికీ ఆదర్శమని ఉదయగిరి వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మంచికంటి సుబ్రహ్మణ్యం కుమారుడు సుబ్బారావు గుప్తా 28వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మంచి కంటి సుబ్రహ్మణ్యం కుటుంబం వ్యాపారంపరంగా కర్నూలులో స్థిరపడినప్పటికీ పుట్టిన ఊరికి సహాయం చేయాలనే ఉద్దేశంతో వృద్ధాశ్రమాన్ని పెట్టి ఎంతోమంది పేద వృద్ధులను ఆదుకుంటున్నారని, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారిని కొనియాడారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు చింతంరెడ్డి పద్మావతి, చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి. అల్లూరు రాజు, జెసిఎస్ కన్వీనర్ మాబయ్య, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న ఎం. ఎల్. సి. రామ్ భూపాల్ రెడ్డి

కావలి ప్రజలు చైతన్యవంతులని విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) అన్నారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు అధ్యక్షతన క్లస్టర్, యూనిట్, బూత్, వార్డు ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎంఎల్‌సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కావలి నియోజకవర్గ పరిశీలకులు వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ఇద్దరు 420లతో పోటీ పడుతున్నానన్నారు. ఎంఎల్ఎ ప్రతాప్‌రెడ్డిపై 7 కేసులు, స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పై 8 కేసులు ఉన్నాయని, ఎన్నికల అఫిడవిట్‌లో వాళ్లు సమర్పించిన నివేదికలోనే ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తనను రౌడీగా చిత్రీకరించారని, తనపై ఎలాంటి కేసులు లేవని డిజిపి కార్యాలయం తనకు ఆర్‌టిఐ చట్టం కింద అందజేసిందన్నారు. విజ్ఞత కలిగిన ప్రజలు ఎవరు రౌడీయో, ఎవరు దోపిడీ దారో అర్థం చేసుకోవాలన్నారు. పోల్ మేనేజ్మెంట్‌పై అవగాహన కల్పించారు. పోలింగ్ పూర్తయ్యేంత వరకూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్రానికి చంద్రబాబు అవసరాన్ని తెలపాలన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ఎంఎల్ఎ అరాచకాలకు అడ్డూ అదుపులేకుండా పోయిందన్నారు. ఆయన అరాచకాలను సహకరించడానికి మరో ఇద్దరు తొడయ్యారన్నారు. మే 13 తరువాత వారిద్దరినీ కూడా ఎంఎల్ఎ ప్రతాప్‌రెడ్డి గెంటి వేస్తాడన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తెలుగుదేశం విజయానికి కృషి చేయాలన్నారు. మెజారిటీ ఎంత సాధిస్తే అది ఎంపి ఎన్నికకు ఉపయోగపడుతుందని, నిర్లక్ష్యం, అశ్రద్ధ వహించరాదని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు జ్యోతి బాబు రావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, దావులూరి దేవకుమార్, నాయుడు రాంప్రసాద్, తిరువీధి ప్రసాద్, పద్మావతి శ్రీదేవి, ఇట్టు, బిజెపి నాయకులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, పూనూరు మాధవి, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సెబ్ స్టేషన్‌లో పరిశీలన

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెబ్ స్టేషన్‌లో ఆదివారం నెల్లూరు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బ్యూరో కె.బాబు శ్రీధర్ సందర్శించారు. స్టేషన్ రికార్డులను కేసుల వివరాలను పరిశీలించారు. 2024వ సంవత్సరం మే 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సెబ్ నేరాలను అరికట్టుట గురించి తీసుకోవాల్సిన చర్యలపై, ఎన్నికల ప్రభావం వల్ల అక్రమ మద్యాన్ని ఎక్కడ అనధికారికంగా సరఫరా లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై, పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా కాకుండా, నాటు సారా తయారీ మీద గట్టి నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఏ రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా డ్యూటీలు సక్రమంగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్టేషన్ సిఐ లక్ష్మణస్వామి, ఎస్ఐ టి.రాజశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన జాన్‌భాస్కర్

ప్రజాశక్తి-అనంతసాగరం : నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని నెల్లూరులోని రామ్మూర్తి నగర్‌లో ఆదివారం వైసిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి జాన్‌భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ ఇస్సాకు, నాయకులు వెంకటరమణ పాల్గొన్నారు.

సిఎం జగన్‌ను కలిసిన సుకుమార్ రెడ్డి

ప్రజాశక్తి-కావలి

కందుకూరుకు ఎన్నికల ప్రచారం కోసం ఆదివారం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని హెలిప్యాడ్ వద్ద కావలి వైసిపి సీనియర్ నాయకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమిం చినందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మన్నెమాల సుకుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

జగన్ మేనిఫెస్టోలో కానరాని మద్యనిషేధం హామీ

- కావలి ఉమెన్ ఫోర్స్

ప్రజాశక్తి-కావలి

వైసిపి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో మద్య నిషేధం హామీని జగన్‌మోహన్ రెడ్డి తొలగించి వేశారని కావలి ఉమెన్స్ ఫోర్స్ ఆందోళన వ్యక్తం చేసింది. జగన్ ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలన్నింటినీ కొనసాగిస్తామంటూ కొన్ని కొత్త పథకాలను చేర్చారన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు రాయితీలనిస్తూ, భారీ ప్రాజెక్టులు అభివృద్ధి చేయడం ద్వారా పెద్దఎత్తున ఉద్యోగవకాశాలను పెంచుతామనడం ముదావహమే కాగా, గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ' నవరత్నాలలో చెప్పినట్లు 'విడతల వారీ మద్య నిషేధం' ప్రస్తావన చేయకపోవడం విచారకరమన్నారు. అలాగే ఐదేళ్లుగా సిపిఎస్ ఎత్తివేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని, పెన్షనర్ల సంఘాలు, ప్రభుత్వోద్యోగులు చేసిన ఆందోళనలను ఆయన మరచిపోయి, కాంట్రిబ్యూటెడ్ పెన్షన్ స్కీముపై కనీస ప్రకటన చేయకపోవడం విచిత్రంగా ఉందన్నారు. 'లానేస్తం' కొత్త న్యాయవాదులకు ఎందుకు.. విదేశీ విద్యా దీవెనకు ఎంపిక కాని ప్రభుత్వోద్యోగుల పిల్లలకు రుణవెసులుబాటు దేనికన్నారు. రాష్ట్రంలో పాఠశాల స్థాయి నుండే విదేశీ విద్యావకాశాలు కోసం టోఫెల్ వంటి పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారుగా.. అలాగే విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం చేయబోయే చర్యలు – ప్రత్యేక హోదాల గురించిన ప్రస్తావన మేనిఫెస్టోలో లేకపోవడం అసంతృప్తిని కలిగిస్తుందన్నారు. ఎయిడెడ్ స్కూళ్లలో రిటైర్‌మెంట్స్ తర్వాత ఖాళీ అయిన పోస్టుల భర్తీ చేయడంపై మేనిఫెస్టోలో స్థానం లేకపోవడం ఎయిడెడ్ విద్యాసంస్థలను గత ప్రభుత్వం చేసిన నిర్వీర్యతను కొనసాగించినట్లేనన్నారు. తక్షణమే పై అంశాలను వైసిపి మేనిఫెస్టోలో చేరిస్తే గానీ మానిఫెస్టోకు పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తం కాదన్నారు. మహిళలపై అనునిత్యం పెరిగే మృగాళ్లదాడులకు, గృహహింస, కుటుంబ కలహాలకు, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న " మద్యంపై పూర్తి నిషేధం విధించడం అత్యవసరమన్నారు. రాష్ట్ర బడ్జెట్ ఆదాయానికి మద్యం షాపుల పై వచ్చే రాబడిపై ఆధారపడకుండా, వివిధరంగాల్లో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు సి.శారద, టి.సుజాత, షేక్.నూర్జహాన్, షేక్ .ఫాతిమా, అరుణలు సిఎం జగన్‌ను కోరారు.

వైసిపిలోకి వలసలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల నుంచి వైసిపిలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఆత్మకూరు మండలం పడకండ్ల, గండ్లవీడు, యర్రబల్లి, బొటికర్లపాడు గ్రామాల నుంచి 250 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి నాయకుడు కొల్లి అఖిల్ నాయుడు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ మేకపాటి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఎన్నో సంవత్సరాల నుంచి కొనసాగుతున్న కుటుంబాలు వైసిపి ప్రభుత్వంలో జగనన్న చేస్తున్న సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరేందుకు వస్తున్నారన్నారు. జగనన్న మేనిఫెస్టో ప్రకటించిన అనంతరం సంక్షేమం మరింతగా పెరగడంతో ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలనే సంకల్పంతో ఇతర పార్టీల నాయకులు సైతం మా వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నారన్నారు. పడకండ్ల సర్పంచ్ కుటుంబ సభ్యులు పెంచలయ్య, వంగపాటి సీతమ్మ, దుర్గంపాటి శ్రీను, వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శ్రీనులతో పాటు బొటికర్లపాడుకు చెందిన పాశం వెంకటరత్నం, యర్రబల్లి నుంచి ఉలవ రాగవులు, పాశం వెంకటరమణయ్య, కర్నం

వెంకటసుబ్బయ్య, పులవర్తి కార్తీక్ లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపిలో చేరారు.

పట్టణంలోని బోయ వీధిలో 30 టిడిపి కుటుంబాలు మండల వైసిపి నేతలతో వైసిపిలో చేరారు. ఆదివారం పట్టణంలో బోయవీధిలో టిడిపి నుండి వైసిపిలోకి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధన్యత కల్పిస్తామని హామీనిచ్చారు. పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ ఆశీస్సులు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి మూలె పద్మజా వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమి డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి నాయకులు సలీం వెల్డింగ్ బాబు, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింట ప్రచారం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట బిట్ 2 ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, సీనియర్ నాయకులు పి.రవికుమార్, విశ్వనాథరావుపేట పంచాయతీ వార్డు సభ్యులు నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో విశ్వనాథరావుపేట పంచాయితీ కొత్తూరు గ్రామంలో కార్యకర్తలతో ఇంటింట ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. శాసనసభ్యుడిగా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి, పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. కొత్తూరు వైసిపి సీనియర్ నాయకులు రాజా, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

'పసుపులేటి'కి మద్దతు..

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గం స్వతంత్ర అభివృద్ధి పసుపులేటి సుధాకర్‌కు రోజురోజుకు ప్రజల నుంచి మద్దతు భారీగా పెరుగుతుంది. ఆదివారం 14వ వార్డుకు చెందిన మంద నారాయణ ఆధ్వర్యంలో పలువురు పసుపులేటి గూటికి చేరారు. కావలి పట్టణంలో ఉన్న పసుపులేటి కార్యాలయంలో వారికి కండువాలు కప్పి, స్వాగతం పలికారు. కావలి నియోజక వర్గ పిఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు పంగా వెంగళరెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో పసుపులేటి సుధాకర్‌ను పార్టీలకు అతీతంగా తామంతా గెలిపించుకు తీరుతామని స్పష్టం చేశారు. దేశిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వల్లపు సంజయ్, పాలెపు మధు, మంద తిరుమల, గుమ్మడి రామిరెడ్డిలతో పాటు 7వ వార్డుకి చెందిన మెరిగ కళ్యాణ్, పాతూరు మణిలు పార్టీలో చేరారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలిలో..

మండలంలోని రుద్రకోటకు చెందిన 70 కుటుంబాలు ఆదివారం టిడిపిలో చేరారు. వల్లెపు బాలకోటేశ్వర రావు, దేవళ్ళ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాయిని పాపారావు, రాయిని శ్రీను, రాయిని గోపి, తదితర 40 కుటుంబాలు పసుపులేటి గూటిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితో ఉప్పు ప్రసాద్, ఉప్పు శివకోటయ్య, ఉప్పు మాల్యాద్రి, తదితర 5 కుటుంబాలు పసుపులేటి గూటిని వీడి టిడిపిలో చేరారు. నూతనంగా ఓటు వచ్చిన ఆల్వేస్ కింగ్స్‌కు సంబందించిన యువత 15 మంది, గండికోట బాబు రావు, తదితర 5 కుటుంబాలు, తమ్మిశెట్టి ఆంజనేయులు తదితర 3 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తమ కళ్ల ముందే తమ గ్రామంలోని గ్రావెల్ కొండను దోచేశారని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఎంఎల్ఎ ప్రతాప్ రెడ్డి గెలిస్తే మా ఇళ్ల కింద నుండి కూడా గ్రావెల్ తవ్వుకొని పోతాడని భావించి, అభివృద్ధి చేయగల కావ్య క్రిష్ణారెడ్డిని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. మండలంలోని తుమ్మలపెంట పంచాయతీ చినరాముడి పాలెంకు చెందిన 10 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కోడూరు కుమార్, నామాల వెంకటేశ్వర్లు, రవి తిరిగి సొంత గూటికి చేరగా, కోడూరు యానాది, కర్పింగారి వెంకటేశ్వర్లు, కాటంగారి మణికంఠ, తదితర 10 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీరికి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా తుమ్మల పెంట రోడ్డును వెయ్యలేని వాడు, కావలిని అభివృద్ధి చేస్తామంటే ఎలా నమ్ముతామయ్య అని అన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి మంచి తనం తెలిసి కావలికి మంచి చేస్తాడని నమ్మి అందరం టిడిపిలో చేరామన్నారు. కార్యక్రమంలో సోమయ్యగారి రమణ, వాయిల మస్తాన్, వాయిల కనకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 16వ వార్డుకు చెందిన 30 వైసిపి కుటుంబాలు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నేలపాటి మాల్యాద్రి, కమ్మిశెట్టి రమణయ్య, కోసూరి సురేష్ ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి నగర్ వైసిపికి చెందిన 30 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎన్నో యేళ్లుగా బాలకృష్ణారెడ్డి నగర్‌లో నివసిస్తున్నా కనీస వసతులు కల్పించడం లేదని వాపోయారు. క్రిష్ణారెడ్డి సేవా గుణం తెలిసి, ఆయన తప్పకుండా తమ ప్రాంతంలో వసతులు కల్పిస్తాడన్న నమ్మకంతో టిడిపిలో చేరామన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఉమామహేశ్వరపురం గ్రామం నుండి ఆదివారం వైసిపి నాయకులు ఆ పార్టీని వీడి టిడిపి నాయకుడు ఘట్టాల సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎస్ జి వి కండ్రిక టిడిపి నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు స్వర్ణ రామయ్య, స్వర్ణ వెంకట్ రాములు ఆ పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరారు. వారికి బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, సీనియర్ నాయకులు తిరుమలేష్, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి లక్కవరపు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామానికి చెందిన బత్తల నరేష్ యాదవ్, ఆవుల శ్రీనివాస్ ముదిరాజ్, గొల్లపల్లి శ్రీనివాసులు, పోతల పురుషోత్తం 10 కుటుంబాలు నెల్లూరులోని ఆనం నివాసంలో ఆదివారం మండల నాయకులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆనం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు డబ్బుకొట్టు వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరి పాలన

ప్రజాశక్తి-కోవూరు

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన జరుగుతుందని కోవూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నారప రెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కొడవలూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తున్న పీసీసీ చీఫ్ షర్మిల ఆదేశాలు ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం అవుతోందన్నారు. ఎన్నికల ప్రచారం చేయడం తమ అదృష్ట

మాట్లాడుతున్న కోవూరు కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

మన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందన్నారు. మండలంలో మౌలిక వసతులు లేక ఇక్కట్లకు గురవుతుతున్నారన్నారు ఇవన్నీ పరిష్కారం కావాలంటే సు పరిపాలన రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవా లన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా కె.రాజు విశ్రాంతి కలెక్టర్ కు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం నేత గోనె దయాకర్ మాట్లాడుతూ ఇండియా బ్లాక్ అభ్యర్థి గా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. సిపిఎం నేతలు భూలోకం కాంతారావు, ఎస్.కె మాబాషా, దేవానందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చే పాలన అందిస్తా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రంలో వైసిపి పాలనలో అరాచకం, కూల్చడం, ధరలను పెంచి సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడం తప్ప మరేమీ లేదని టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మెచ్చే పాలన అందిస్తారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. 30, 31 డివిజన్ల-చాణిక్యపురి, టైలర్స్ కాలనీ, చంద్రబాబు నగర్, వై.ఎస్.ఆర్. నగర్, శ్రామిక నగర్, కుమ్మరగుంట, వల్లూరమ్మ కాలనీ, తదితర కాలనీలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వందరూపాయల లాక్కునే

మాట్లాడుతున్న రూరల్ టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి

దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వరువాత 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం వేశారనీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన కరెంటు బిల్లులు తగ్గిస్తామన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వస్తే వృద్ధులకు, వితంతు వులకు 4000 పెన్షన్ అందిస్తారని, వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారానే ఇంట ింటికి పెన్షన్లు అందిస్తామ న్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఈ కష్టాలు పోవా లంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయొద్దని, నిత్యం మీ కోసం అందుబా టులో ఉండే తనను దీవించాలని ప్రజలను కోరారు. గత ఐదేళ్ళ గా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రత్యేకించి మహిళలకు ఎంతో మేలు జరగనుం దని, వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తననుఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

టిడిపి,జనసేన కార్యకర్తలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 50,51 డివిజన్ ప్రాంతాలకు చెందిన టిడిపి, జనసేన పార్టీలకు చెందిన పలువురు వైసిపి కండువా కప్పుకున్నారు. ఆదివారం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో 51వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జి కాయల సురేష్ , పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ కిషన్ ఆధ్వర్యంలో యువకులు ఆ పార్టీ కండువా ధరించారు. యువతను పార్టీలోకి ఆహ్వానించిన ప్రముఖులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధినేత అమలు చేస్తున్న



విజయసాయిరెడ్డి సమక్షంలో చేరిన దృశ్యం

పలు సంక్షేమ పథకాలు, పరిపాలన తీరు చూసి యువత అధిక భాగం వైసిపి పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సమన్యాయం చేస్తామని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం వైసిపి జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి ఖలీల్ అహ్మద్ సమక్షంలో మరి కొంత మంది యువత పార్టీలో చేరారు.యువతకు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యువత పార్టీలోకి పెద్ద చేరడం సంతోషంగా ఉందని, పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం కష్టపడి పనిచేయాలని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు.

ఆనం కైవల్యా రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె కైవల్య రెడ్డి అన్నారు. తండ్రి గెలుపు కోసం ఆత్మకూరు నియోజకవర్గంలో ఆమె టిడిపి నాయకులతో కార్యకర్తలతో సుడిగాల పర్యటన నిర్వహిస్తున్నారు. గతంలో రామనారాయణరెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఈ 10యేళ్లలో అభివృద్ధి శూన్యమన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లతో మాటామంతి మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ చంద్రబాబు నాయుడు వస్తే లాభాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే టిడిపి అభ్యర్థి రామనారాయణ రెడ్డికి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా

ప్రచారం చేస్తున్న కైవల్యారెడ్డి

రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కౌన్సిలర్ రమాదేవి, నల్లబోతుల వెంకటేశ్వర్లు, కూరగాయల సీనయ్య, వజ్రమ్మ, చిన్నపరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆదాల సమక్షంలో చేరిన దృశ్యం

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 20వ డివిజన్ ప్రాంతానికి చెందిన 500 కుటుంబాలకు చెందిన వారు వైసిపిలో చేరడంతో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి గుండెల్లో గుబులు మొదలైంది. ఆ డివిజన్ వైసిపి ముఖ్య నాయకులు ఆరుగుంట రాజారెడ్డి, వాకాటి వెంకట్రామిరెడ్డి, ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్ నేతత్వంలో ఆ డివిజన్ ఇన్చార్జులు రావు శ్రీనివాసరావు, తాళ్లూరు సురేష్ బాబు, క్లస్టర్ -2 ఉపాధ్యక్షులు దువ్వూరు భాస్కర్ రెడ్డి తదితరుల సహకారంతో వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తూ వారందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తమ నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం ప్రకటించి పార్టీలో చేరిన వారందరికీ భవిష్యత్తులో ఎటువంటి కష్టం వచ్చిన తాను అన్నివిధాల అండగా ఉండి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని కోనేటిమిట్ట ప్రాంతం నుండి భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, మల్లెం సుదీర్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి, వాకాటి వెంకటరామిరెడ్డి, చెవిరెడ్డి గోపాల్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న నారాయణ సతీమణి రమాదేవి

మహిళాభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజానీకం అష్ట కష్టాలు పడ్డారని, టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు మహిళసాధికారతకు పెద్దపీటవేస్తారని మాజీ మంత్రి, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు..50వ డివిజన్లోని సంతపేట, బుజ్జమ్మ రేవు, పలు ప్రాంతాల్లో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణలను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నగరంలో ఎక్కడికి పర్యటిస్తున్న ప్రజలు తమను అపూర్వంగా ఆదరిస్తున్నారని, నారాయణ నాడు నగరంలో చేసిన అభివృద్ధి పనులు నగర ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. మా ఓటు ఆయనకే అంటూ ప్రజలు తమకు ఎంతో భరోసా ఇస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు మహిళలకు పెద్దపీట వేసేలా మహిళా శక్తి, తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, వంటి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళల సాధికారతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగేలా రానున్న తమ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉంటుందన్నారు. వచ్చే ప్రభుత్వంలో నెల్లూరు నగరం నుండి బలమైన ప్రాతినిధ్యం ఉండేలా ఎం,పీగా వీ,పీ,ఆర్ ఎమ్మెల్యేగా నారాయణలను మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ఓటర్లను అభ్యర్థిస్తున్న సిపిఎం నాయకులు

ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - లింగసముద్రం :నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ విజయాన్ని కోరుతూ ఆదివారం లింగస ముద్రంలో కాంగ్రెస్, సిపిఎం ఆధ్వర్యంలో విస్తతంగా ప్రచారం నిర్వ హించారు. గడపగడపకు ఇండియా బ్లాక్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు జి వెంకటేశ్వర్లు కేంద్రంలో బిజెపిని ఓడించి ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పదేళ్ల మోడీ పాలనలో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగిం దన్నారు. కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 8333/నగదు జమ చేస్తామని, రైతు రుణమాఫీ రెండు లక్షల ఇస్తామన్నారు. పెన్షన్ వద్ధులకు 4,000 వికలాంగులకు 6, 000 ఇస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు మనం అంజయ్య, మస్తాన్, ఎస్.కె హిమాం వలి,ఎస్.కె హమీద్, సిపిఎం నాయకులు సిహెచ్ కొండలరావు ,సాధు చెన్నకేశవులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-వరికుంటపాడు

జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలోగ్రామాలలో అభివృద్ధి చెందాలేదనిపల్లెల్లో ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని టిడిపి ప్రభుత్వం ఏర్పాటై చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే గ్రామాల అభివృద్ధి అవుతుందని టిడిపి నాయకులు అన్నారు. మండలంలోని జి కొండారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాలలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలవుతాయని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, నిరుద్యోగ భృతి రూ.3వేలు, యువతకు 20 లక్షల ఉద్యోగాలు వంటి పథకాలు ప్రతి ఇంటికి అన్ని వర్గాల వారికి అందిస్తామని ఓటర్స్‌కు అభ్యర్థించారు. కార్యక్రమంలో చంద్ర వెంకయ్య, ముజ్జే లక్ష్మీనారాయణ, గురువారెడ్డి, పుల్లయ్య, మహేష్, లాభాన్, రవి, అరోణ్, వెంగయ్య, అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

శివరామసిద్ధకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్ట ప్రాంతంలో ఆణిముత్యమైన అరుదైన వైద్యులు శివరామసిద్ధకు పట్టణ ప్రజలు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందిస్తున్న ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ శివరామ సిద్ధ మెట్ట ప్రాంతంలో ఆర్థికంగా అల్లాడుతున్న అమాయక ప్రజలకు వచ్చిన యాంకిల్ ట్రెండో అను ఆపరేషన్‌ను దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ ఉదయగిరి వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు ఆయనను ఘనంగా సన్మానం చేసి అభినందించారు. కార్యక్రమంలో వైద్యులు ఎస్.కె.షంషుద్దీన్ ఎస్ కె రియాజ్, ఎంపిహెచ్ఇఒ, షేక్ కాజా మొహిదీన్, హెల్త్ సూపర్‌వైజర్ ఎంఎల్‌హెచ్‌పిలు, సురేష్, నాగార్జున, రామారావు, నితిన్, పద్మ, ఎంఎ అజర్, తదితరులు పాల్గొన్నారు.

చీకుర్తి మధుకు నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో మరణించిన చీకుర్తి మధుకి నూతనంగా ఎన్నుకోబడిన బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సర్జన్ రాజు, ఉపాధ్యక్షులు, ఎఫ్ఎ రాజు, గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, వ్యవస్థాపక అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు, సెక్రటరీ ఎస్.కె.జిలాని బాషా, ట్రెజరర్ పి.జీవన్ కుమార్, అసోసియేషన్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు పంచాయతీ గొల్ల పాలానికి చెందిన చీకుర్తి మధు బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యుడిగా చలాకిగా ఉండేవాడిని, అతని మరణం వారి కుటుంబ సభ్యులకు బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు తీరని లోటు అని, వారి మృతికి ఈ సందర్భంగా సంతాపం తెలియ జేస్తున్నామన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్.శశి కుమార్, ఎ కె సుందర్ రాజ్, జనార్ధన్, పుల్లయ్య, సత్యనారాయణ, మురళి, శ్రీనివాసులు, శేఖర్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, యువ క్రీడాకారులు, మీడియా మిత్రులు ఉన్నారు.

మహీధర్‌రెడ్డికి ఎంఎల్‌సి ఇస్తాం..

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డికి ఎంయలెసి పదవి ఇస్తానని ముఖ్య మంత్రి జగన్ చెప్పారు. ఆదివారం జరిగిన కందుకూరు ఎన్నికల ప్రచార సభలో జగన్ మాట్లాడుతూ ఫస్ట్ వచ్చే అవకాశంలోనే మహీధర్ రెడ్డికి ఎంఎల్‌సి ఆవకాశం ఇస్తానని హమీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కందకూరు నుంచి బిసిలకు అవకాశం ఇద్దామనే విషయం మానుగుంట మహీధర్ రెడ్డి అన్నకు చెబితే ఒక్క మాట కూడా ఆలోచించకుండా, వెనుకడుగు వేయకుండా.. సరేనన్నారని చెప్పారు. ఇలాంటి మంచి మనసున్న మహీధర్ రెడ్డి అన్నను నిజంగా గుండెల్లో పెట్టుకుంటాం అని చెప్పారు.

సిఎంకు గొర్రెపిల్ల బహూకరణ

సిఎం జగన్మోహ న్‌రెడ్డికి కందుకూరు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గొర్రె పిల్లను బహూ కరించారు. కందు కూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ఆదివారం ఎన్నికల ప్రచార సభ జరిగింది. సభా వేదికపై జగన్మోహన్ రెడ్డికి బుర్రా మధుసూదన్ యాదవ్ గొర్రె పిల్లను ఇవ్వడంతో ఆయన దానిని ఎత్తుకున్నారు.

మహీధర్‌రెడ్డికి ఎంఎల్‌సి ఇస్తాం అని చెబుతున్న సిఎం

వలేటివారిపాలెం :కందుకూరులో వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు మండల వైసిపి అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ మండలం నుంచి వేలాదిమంది బహిరంగ సభకు తరలివెళ్లారని తెలిపారు. అయ్యవారిపల్లి సుండి పోలినేని చెరువు గరువుపాలెం రామలింగాపురం కాకర్ల వారి పాలెం అమ్మపాలెం బంగారక్కపాలెం వ అంకబోలాపురం లింగపాలెం పోలినేని పాలెం ఉప్పలపాడు కొండసముద్రం మండలంలోని నలుమూలల నుంచి భారీగా తరలి వెళ్లారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్

నూతన కమిటీ ఎన్నిక

నూతన కమిటీ సభ్యులు వీరే..

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని కోటారెడ్డీ భవన్‌లో ఎఐటియుసి అనుబంధ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచాల సిద్ధయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎఐటియుసి అనుబంధ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎఐటియూసీ రాష్ట్ర మాజీ నాయకులు బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ పాల్గొ న్నారు. సిద్ధయ్య మాట్లాడుతూ యూనియన్ డివిజన్ అధ్యక్షు లుగా డి.శ్రీను, కార్యదర్శిగా పి.గోపాల్, కోశాధికారిగా జె.రా ములను ఎన్నుకున్నట్లు తెలిపారు. విద్యుత్ మీటర్ రీడర్స్ కు ప్రభుత్వమే నేరుగా ఉద్యోగుల అకౌంట్లో వేతనాలు వెయ్యాలని డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్స్ కు కాంట్రాక్టర్లు పీస్ రేటు సక్ర మంగా చెల్లించకపోవడం, నెలరోజుల పనిని కేవలం ఆరు రోజుల్లో చేయాలని ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి వేత´నాల బకాయి ఉండటం వల్ల తమ పిల్లల్ని కూడా చదివించుకునే పరిస్థితుల్లో మీటర్ రీడర్లు లేరని, ప్రతినెలా వేతనాలు అందేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐటియుసి రాష్ట్ర మాజీ నాయకులు బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై. ఆనందమోహన్ మాట్లాడారు. బి. వీరనారాయణ, జి.శ్రీనివాసులు, టి.శివ కోటయ్య, కే.రవి తేజ, యబ మల్లికార్జున, ఏ.విజయ సారథి, ఎస్. మల్లికార్జున రెడ్డి, జే.ప్రేమ్ చెంద్ పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటే లక్ష్యం : ఇంటూరి

గుడ్లూరు మండలంలో..

ప్రజాశక్తి-కందుకూరు : త్వరలో వచ్చే కూటమి ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని దానివల్ల స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని కందుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గుడ్లూరు మండలంలోని మోచర్ల, తెట్టు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. . ముందుగా తమ గ్రామానికి వచ్చిన నాగేశ్వరరావును గుర్రంపై ఊరేగిస్తూ తెట్టు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సుల్తాన్ బీబీ దర్గాలో ఆయన దువా చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. మోచర్ల గ్రామంలోనూ ఇంటింటి ప్రచారం చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏషియన్ పేపర్ పరిశ్రమ తీసుకొస్తే జగన్మోహన్ రెడ్డి దాన్ని తరిమివేసారని విమర్శించారు. పరిశ్రమ ఏర్పాటై ఉంటే ఈపాటికి కొన్ని వేలమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించేవన్నారు. రాబోయే ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.తెట్టు గ్రామంలో అధికంగా ఉండే ముస్లిం మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.ఈ ఐదేళ్లలో వైసీపీ నేతలు చెరువుల్లో గ్రావెల్, వాగుల్లో ఇసుకను ఇష్టం వచ్చినట్లు తవ్వుకొని జేబులు నింపుకున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. తెట్టు గ్రామానికి చెందిన షేక్ గౌస్, బుడేసాహెబ్, కత్తుల నరసింహం తదితరులు నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీను, పార్టీ నాయకులు షేక్ పెదబాబు, షేక్ బాబు, బుజ్జి, సున్నా, మజహర్, సుభాని, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కాలేషా, సుల్తాన్ బాష, షరీఫ్, సహిద్, దారా వెంకట్రావు, మద్దసాని వెంకటేశ్వర్లు, తలకాయల శేషయ్య, నేలకూరి కొండయ్య, లేళ్లపల్లి కొండయ్య కుందుర్తి పోతురాజు ఉన్నారు.

సౌజన్య ఇంటింటి ప్రచారం

కందుకూరు ప్రజలను మళ్లీ మోసం చేయడానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదివారం కందుకూరు వచ్చారని ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య విమర్శించారు. ఎన్‌డి కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కందుకూరు పట్టణంలోని 15 వ వార్డు ఖాజీపాలెంలో ఆదివారం ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. సౌజన్య మాట్లాడుతూ 20 నెలల కిందట రామాయపట్నం పోర్టు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చినప్పుడు కందుకూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించారన్నారు. కందుకూరు పట్టణానికి బైపాస్ రోడ్డు, రాళ్లపాడు ఎడమకాలువ, మున్సిపాలిటీలో మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 80 కోట్ల రూపాయల విలువైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని సౌజన్య సూచించారు. కూటమి తరపును బిరిలో ఉన్న ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా,వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, స్థానిక నాయకులు షేక్ జమీల్ అహ్మద్, షకీల్, అబ్దుల్ రహిమాన్, సుబహాని, రబ్బాని, అమిరుల్లా, గయాజ్, బాసీద్, బషీర్, హాజీ, రజాక్, జిలాని, రసూల్, గౌస్ బాషా, ఫయాజ్, వలి, రియాజ్, మహబూబ్ బాష, రియాజ్, రూబి, వడ్లమూడి చెంచునారాయణ, తొట్టెంపూడి రమణయ్య, మల్లవరపు వేణు, సంగా పాండురంగారావు, పట్టణ మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం ఉన్నారు.

లింగసముద్రం : పెద్దపవనిలో ఆదివారం టిడిపి నాయకులు ఆ పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తరపున ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కందుకూరి టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును,నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. మాజీ సర్పంచ్ సయ్యద్ నాయాబ్, గ్రామ టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, టిడిపి నాయకులు షేక్ రఫీ,రామిశెట్టి మాలకొండయ్య, షేక్ కరిముల్ల, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

లింగసముద్రం మండలంలో..